## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి: డీపీవో

వర్మీకంపోస్టును పరిశీలిస్తున్న రాంరెడ్డి

పర్వతగిరి, సెప్టెంబర్ 28: మండలంలోని అన్ని గ్రామాలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలని జడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో రాంరెడ్డి సూచించారు. అనంతారం, శ్రీనగర్, మాల్యాతండా, గుగులోతుతండా, జమల్‌పూర్, నారాయణపూర్, దూపతండాను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల రికార్డులు, డంపింగ్ యార్డు, శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీ నిర్మాణం, పారిశుధ్య పనులు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాలోత్ శంకర్‌నాయక్, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో సుశీల్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల స్థలం కబ్జాకు యత్నం

**అడ్డుకున్న స్థానిక యువకులు**

ఫెన్సింగ్ పనులను అడ్డుకుంటున్న స్థానికులు

నర్సంపేటరూరల్, సెప్టెంబర్ 28: నర్సంపేట సర్వాపురంలో ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కొందరు కబ్జాకు యత్నించగా స్థానిక యువకులు అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. సర్వాపురంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను 1976లో దాదాపు 8 గుంటల స్థలంలో ఏర్పాటు చేశారు. కొన్ని నెలల నుంచి చుట్టుపక్కల వారు ఆక్రమించుకుంటున్నారు. యువకులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. శనివారం కొందరు వ్యక్తులు పాఠశాల కుడివైపున ఉన్న స్థలంలో ఫెన్సింగ్ లైన్ ఏర్పాట్లు చేపట్టారు. గుంట భూమిని ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారు. గమనించిన యువకులు, గ్రామపెద్దలు పనులను అడ్డుకుని అధికారులకు ఫిర్యాదు చేశారు.

## జోనల్‌స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం

వర్ధన్నపేట, సెప్టెంబర్ 28: కట్రాల ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఎస్‌జీఎఫ్ఐ జోనల్‌స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభమయ్యాయి. జోనల్ పరిధి రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల పరిధిలోని 32 పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి ఎంఈవో ఎం.శ్రీధర్, జోనల్ కార్యదర్శి జీ సోమన్న హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వరంగల్ డీసీఈబీ కార్యదర్శి కృష్ణమూర్తి, పీఈటీ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, రఘువీర్, వెంకటేశం పాల్గొన్నారు.

**స్కూల్ గేమ్స్ ప్రారంభం**

నర్సంపేట: మండలస్థాయి పాఠశాలల క్రీడోత్సవాలను కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీఈటీలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

గీసుగొండ: గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామంలో శనివారం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-19 టోర్నమెంట్‌ను కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. ఏటా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

**CHANGE OF NAME**

★ I, RAVINDAR REDDY POTHIREDDY S/o PAPIREDDY POTIREDDY (New Name), previously called RAVINDER REDDY POTIREDDY S/o PAPIREDDY POTIREDDY (Old Name), and R/o H.No. 8-2-70/43A, Writer Basthi, Gollagudem, Kothagude, Bhadradri Kothagudem Dist.-507101. T.S., India and solemnly declare.
NTW-000

**CHANGE OF NAME**

★I, SRI LATHA POTHIREDDY W/o RAVINDAR REDDY POTHIREDDY (New Name), previously called SHRILATA POTIREDDY W/o RAVINDER REDDY POTIREDDY (Old Name), and R/o H.No. 8-2-70/43A, Writer Basthi, Gollagudem, Kothagude, Bhadradri Kothagudem Dist.-507101. T.S., India and solemnly declare.
NTW-000

**BUSINESS OFFER**

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

**CHANGE OF NAME**

I, ETURI LAXMI NARSIMHA RAO (NEW NAME), PREVIOUSLY CALLED ETURI LAXMI NARASIMHA RAO (OLD NAME) and R/o H.No. 6-4-38, BRAHMANAWADA, HANAMKONDA, HANUMAKONDA 506001, T.G, INDIA AND SOLEMNLY DECLARE.

**PLOT FOR SALE**

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

**WANTED PLOTS**

★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

- సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి
- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- టూరిజం క్లబ్‌ల ఏర్పాటులో రెండో స్థానం
- కలెక్టర్ సత్య శారద
- జిల్లాస్థాయి యువజనోత్సవాలు ప్రారంభం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీ కావ్య, కలెక్టర్ సత్య శారద

వరంగల్, సెప్టెంబర్ 28: స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. వరంగల్ పోతన విజ్ఞానపీఠం ఆడిటోరియంలో శనివారం జిల్లా యువజన, క్రీడాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజనోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారదతో కలిసి ఎంపీ ప్రారంభించారు. తొలుత వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కడియం కావ్య మాట్లాడుతూ దేశ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. యువతలోని ప్రతిభను వెలికి తీయడానికి యుజనోత్సవాలు దోహదం చేస్తాయన్నారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని, యువత తలుచుకుంటే సాధించలేని ఏమీ లేదని స్వామి వివేకానంద అన్నారని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. నేటి యువత సోషల్ మీడియా, చెడు వ్యసనాలకు బానిస కాకుండా సన్మార్గంలో పయనించాలని కోరారు. పారా లింపిక్‌లో జిల్లాకు చెందిన యువతి పతకం సాధించిందని గుర్తుచేశారు. కలెక్టర్ మాట్లాడుతూ యువ టూరిజం క్లబ్‌లను ఏర్పాటు చేయడంతో జిల్లా రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందన్నారు. సంస్కృతి, వారసత్వం, పర్యావరణం, పర్యాటకంపై క్లబ్‌లు దృష్టి సారించాలన్నారు. త్వరలోనే పాఠశాలలు, కళాశాలల్లో స్నేహ క్లబ్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుడతామన్నారు. అనంతరం ప్రపంచ పర్యాటక దినోత్సవం, సైన్స్ మేళా సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో విజేతలకు ఎంపీ, కలెక్టర్ ప్రసంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇంటర్మీడియేట్ అధికారి మాధవరావు, ఏవీవీ కళాశాల ప్రిన్సిపాల్ భుజంగరెడ్డి, నోడల్ అధికారి నవీన్, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత మండల పరశురాములు, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైలాష్‌యాదవ్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, సైన్ అధికారి శ్రీనివాస్, శర్మ పాల్గొన్నారు.

**ప్రత్యేక ప్రజావాణికి 13 దరఖాస్తులు**

ఖిలావరంగల్: కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణికి 13 దరఖాస్తులు వచ్చాయి. బొల్లికుంటకు చెందిన దేవర రాజు అంత్యోదయ కార్డు ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నాడు. తనకు వికలాంగత్వం 88 శాతం, తన భార్య దేవర స్వర్ణకు 50 శాతం ఉందని, దయతో అంత్యోదయ కార్డు ఇప్పించాలని కోరారు. ఖానాపురం మండలం చిలకమ్మనగర్‌కు చెందిన పది మంది రైతులు మూడేళ్లుగా సాగు చేసుకోకుండా అటవీ శాఖ అధికారులు అడ్డుపడుతున్నారని కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. 15 ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్నామని, ఎప్పటిలాగే వ్యవసాయం చేసుకునేలా అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, డీఆర్డీవోకు 4, రెవెన్యూకు 8 దరఖాస్తులు వచ్చాయి. పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, జిల్లా ఉపాధి కల్పన అధికారి ఉమారాణి, డీఆర్డీవో ఏవో పరమాత్మ, డీఎంహెచ్‌వో వెంకటరమణ పాల్గొన్నారు.

**ఈవీఎం గోదాముల తనిఖీ**

కాశీబుగ్గ: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గోదాముల్లో భద్రపర్చిన ఈవీఎంలను కలెక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి తనిఖీ చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల్లో రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట నాయబ్ తహసీల్దార్ రంజిత్ ఉన్నారు.

## ఆదాయం పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

వరంగల్, సెప్టెంబర్ 28: బల్దియా ఆదాయం పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో భువన్ యాప్‌లో సర్వే డేటా నమోదు పురోగతిపై నిర్వహించారు. సర్వే నమోదుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్ఐలు అవగాహన కల్పించారు. సమావేశంలో అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, పన్నుల అధికారి శ్రీనివాస్, ఆర్‌వోలు యూసుఫొద్దీన్, శ్రీనివాస్, షహజాదీబేగం, ఐటీ మేనేజర్ రమేశ్ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న రాజమౌళి

## లింగ వివక్ష లేకుండా పిల్లలను పెంచాలి

గీసుగొండ, సెప్టెంబర్ 28: లింగ వివక్ష లేకుండా పిల్లలను పెంచాలని జిల్లా శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి అన్నారు. గంగదేవిపల్లిలో శనివారం మహిళా సాధికారిత హక్కులపై సర్వోదయ యూత్ ఆర్గనేజేషన్ ఆధ్వర్యంలో ఆవగాహన సదస్సు నిర్వహించారు. స్వయం ఉపాధి కల్పన దిశగా మహిళలు అడుగులు వేయాలని ఆయన సూచించారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో 9 మంది మహిళలతో కమిటీలు వేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్వోదయ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజు, కోఆర్డినేటర్ ఇందిరా, సభ్యులు అక్తర్, అనిత పాల్గొన్నారు.

## పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 28: వరంగల్ ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ మాసూం అలీ ఉన్నత పాఠశాలకు వాసవీ క్లబ్ వరంగల్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఇన్‌చార్జి హెచ్ఎం జయబాలరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ గంటా సాంబమూర్తి మాట్లాడుతూ వాసవీ క్లబ్ తరపున పేదలకు సేవ చేస్తున్నట్లు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ విద్యాల నూతన్, నాగభూషణం, పాల సత్యనారాయణ, సంపత్, కమలాకర్, భిక్షపతి, శయ్యాల శ్రీధరాచార్యులు, దేవేందర్, భాస్కర్, డాక్టర్ బీఎన్‌స్వామి, ఆడెపు భిక్షపతి పాల్గొన్నారు.

**108 వాహనం తనిఖీ**

కరీమాబాద్, సెప్టెంబర్ 28: వరంగల్ నాయుడు పెట్రోల్ పంపు సమీపంలోని 108 వాహనాన్ని ఉమ్మడి జిల్లాల 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ శనివారం తనఖీ చేశారు. 108 సమాచారం అందుకున్న 30 సెకన్లలో బయల్దేరి అధునాతన టెక్నాలజీ ఉపయోగించి క్షతగాత్రుల వద్దకు చేరుకుని వైద్యం అందిస్తూ ఆసుపత్రికి తరలించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

**30న సీనియర్ సిటిజన్లకు సన్మానం**

నర్సంపేట, సెప్టెంబర్ 28: నర్సంపేటలోని వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం వృద్ధులను సన్మానించనున్నట్లు వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లా మనోహర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పట్టణంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 30న నిర్వహించనున్న అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంవీ రామారావు, ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, కోడం ఈశ్వరమూర్తి, గండి లింగయ్య పాల్గొన్నారు.

**ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలి**

వర్ధన్నపేట, సెప్టెంబర్ 28: ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి స్టీల్ వస్తువులు వాడాలని ఎంపీడీవో శ్రీమతి వెంకటరమణ కోరారు. నల్లబెల్లి గ్రామంలో శనివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. అనంతరం జీపీ పారిశుధ్య కార్మికులను అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు సత్కరించారు. తర్వాత గ్రామ ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఈవో ధనలక్ష్మి, ఈసీ రాజు పాల్గొన్నారు.

**ఓటరు తుది జాబితా విడుదల**

వర్ధన్నపేట, సెప్టెంబర్ 28: గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు తుది జాబితాను శనివారం పంచాయతీరాజ్ అధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని జీపీలో కార్యదర్శులు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో జాబితాను ప్రదర్శించారు. ఓటర్లు విధిగా వార్డుల వారీగా జాబితాను పరిశీలించుకోవాలని ఎంపీడీవో వెంకటరమణ సూచించారు.

**ఏడీఈ బాధ్యతల స్వీకరణ**

నెక్కొండ, సెప్టెంబర్ 28: నెక్కొండ ట్రాన్స్ ఆపరేషన్స్ ఏడీఈగా వి.శ్రీధర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఐలయ్య బదిలీపై వెళ్లారు. గతంలో నెక్కొండ ఏఈగా పని చేసిన శ్రీధర్ ఉద్యోగోన్నతిపై ఏడీఈగా వచ్చారు.

**తృణధాన్యాలతో ఆరోగ్యం పదిలం**

చెన్నారావుపేట, సెప్టెంబర్ 28: రోజూ ఆహారంగా తృణధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఐసీడీఎస్ సీడీపీవో మధురిమ, ఎంపీడీవో ఎన్.శ్రీవాణి అన్నారు. చెన్నారావుపేటలో శనివారం తృణధాన్యాలు, చిరుధాన్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో హేమలత, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సరోజ, సీహెచ్‌వో భద్రయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారిజాతం, రాధ, ఏపీఎం ఈశ్వర్ పాల్గొన్నారు.

**'ఉద్యోగ విరమణ తప్పదు'**

నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 28: జీవితంలో ఉద్యోగ విరమణ తప్పదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు శాన ఉమామహేశ్వర్ అన్నారు. రాజపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయురాలు తోట రమాదేవి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం కస్తూరి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కోడెం సాంబయ్య, ప్రధాన కార్యదర్శి శీలం మల్లయ్య, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్‌కే సర్దార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి**

ఖానాపురం, సెప్టెంబర్ 28: గ్రామైక్య సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని డీపీఎం దయాకర్ అన్నారు. శనివారం చైతన్య మండలి సమాఖ్య సర్వసభ్య సమావేశాన్ని రైతు వేదికలో సంఘం అధ్యక్షురాలు పోలోజు కవిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు తీసుకున్న మహిళలు సక్రమంగా చెల్లించాలని సూచించారు.

**నన్నపునేనికి మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ**

నన్నపునేనిని పరామర్శిస్తున్న గండ్ర

ఖిలావరంగల్, సెప్టెంబర్ 28: వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను శనివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా నరేందర్ సోదరుడు రవీందర్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

**ఘనంగా గుర్రం జాషువా జయంతి**

నర్సంపేట, సెప్టెంబర్ 28: పాకాలరోడ్డు సెంటర్‌లో విశ్వకవి గుర్రం జాషువా 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకుడు ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు హాజరై జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రణయదీప్, వీరప్రకాశ్, జావిద్, సదానందం, విజయ్, లక్ష్మీనారాయణ, ఆనంద్, నారాయణ, రవి, శ్రీకాంత్, బాబు, కరుణాకర్, భాస్కర్, అశోక్, రమేశ్, సిద్దూ పాల్గొన్నారు.

## తండ్రి మందలించాడని తనయుడి ఆత్మహత్య

మణికంఠ(ఫైల్)

రాయపర్తి, సెప్టెంబర్ 28: స్నేహితులతో కలిసి జల్సాలు చేస్తున్న కొడుకును తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం పెర్కవేడులో జరిగింది. ఎస్సై కొంగ శ్రవణ్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ధర్మారపు ఉపేంద్ర-యాకయ్య కుమారుడు మణికంఠ(20) ఇంటర్‌లో ఫెయిల్ అయ్యాడు. స్నేహితులతో కలిసి జల్సాలు చేస్తున్నాడు. దీంతో తండ్రి శుక్రవారం సాయంత్రం మందలించాడు. మద్యం మత్తులో ఉన్న మణికంఠ క్షణికావేశంతో గడ్డి మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానలో చేర్పించగా, చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. తల్లి ఉపేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

**రామన్నపేటలో రైలు కిందపడి ఒకరు..**

ఖిలావరంగల్: కుటుంబ కలహాలతో రైలు కిందపడి ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం రాత్రి బట్టలబజార్ ఆర్పీఎఫ్ సమీపంలో జరిగింది. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ పీ రాజు కథనం ప్రకారం.. రామన్నపేటకు చెందిన వీరమల్లు రవికుమార్(44) తన భార్య రాధికతో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన అతడు శుక్రవారం అర్ధరాత్రి కాజీపేట-వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్య ఉన్న బట్టలబజార్ ఆర్పీఎఫ్ సమీపంలో (పాత రైల్వేగేటు వద్ద) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపర్చినట్లు ఆయన తెలిపారు.

## నెక్కొండలో వాటర్‌మెన్ మృతి

నెక్కొండ, సెప్టెంబర్ 28: నెక్కొండ గ్రామ పంచాయతీలో వాటర్‌మెన్‌గా పని చేస్తున్న కురెల్లి సోమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. దహనసంస్కారాల కోసం గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి కార్యదర్శి సదానందం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సంఘం మండ ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, మేరుగు మదార్, గుజ్జునూరి రాజు, కందిక ప్రవీణ్, ఎలక్ట్రీషియన్ రాజు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

కరీమాబాద్, సెప్టెంబర్ 28: మామునూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ సమీపంలో ఓ మిల్లులో పోలీసులు శనివారం పీడీఎస్ బియాన్ని గుర్తించారు. అక్రమంగా నిల్వ ఉన్న దాదాపు 70 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## బంగారు గొలుసు అపహరణ

గీసుగొండ, సెప్టెంబర్ 28: వ్యవసాయ కూలి పనులకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వస్తున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును అపహరించుకుపోయాడు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని ఆరెపల్లికి చెందిన నాయికోటి లక్ష్మి శనివారం వ్యవసాయ కూలి పనులకు వెళ్లింది. పనులు ముగించుకొని మధ్యాహ్నం ఇంటికి వస్తున్న క్రమంలో లక్ష్మీపురం వైపు నుంచి ఓ వ్యక్తి బైక్‌పై వచ్చి లక్ష్మి మెడలో నుంచి బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాబులాల్ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

అవగాహన కల్పిస్తున్న ఎంపీవో

దుగ్గొండి, సెప్టెంబర్ 28: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీవో మోడెం శ్రీధర్‌గౌడ్ సూచించారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పోనకల్‌లో స్టీల్ వస్తువుల వాడకంపై గ్రామస్తులకు శనివారం అవగాహన కల్పించారు. సాధ్యమైనంత వరకు ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు.

## 'రోడ్డు పనులను పూర్తి చేయాలి'

ఖిలావరంగల్, సెప్టెంబర్ 28: అభివృద్ధి పేరుతో అసంపూర్తిగా వదిలేసిన తూర్పుకోటలో రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతల్ నుంచి తూర్పుకోటకు వెళ్లే రోడ్డుపై శనివారం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ధర్నాలో నగర కార్యదర్శి సుంచు జగద్వీర్, సభ్యులు ఐతం నగేశ్, ఎగ్గెని మల్లికార్జున్, నలివెల రవి, రాయిని ఐలయ్య, నర్సయ్య, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

## రేబిస్ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నర్సంపేట: కుక్కలకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారులు

నర్సంపేట/కరీమాబాద్/ఖానాపురం, సెప్టెంబర్ 28: రేబిస్ వ్యాధి సోకకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యశాల ఏడీ బీఎన్‌రెడ్డి అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పశువైద్యశాలలో శనివారం ప్రత్యేకంగా క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పెంపుడు కుక్కలకు విధిగా టీకాలు వేయించాలన్నారు. కరీమాబాద్ రంగశాయిపేటలోని పశు వైద్యశాలలో జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బాలకృష్ణ, రంగశాయిపేట పశు వైద్యాధికారి ఝాన్సీ పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు. జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ, జంతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయుడు పెట్రోల్ పంపు వద్ద చేపట్టిన ర్యాలీలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. ఖానాపురంలో పీహెచ్‌సీ వైద్యురాలు జ్యోతి రేబిస్‌పై అవగాహన కల్పించారు.

## వర్గీకరణకు అడ్డొస్తే సహించేది లేదు

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు క్షమాప